


www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 124 — రంగారెడ్డి — సోమవారం 28 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వెల:4/రూ

## అంగన్‌వాడీ కేంద్రాలకు
# మహర్దశ

**తెలంగాణలో 5,008 కేంద్రాల ఆధునీకరణకు చర్యలు**

**రూ.30.04 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి:కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి**



తెలంగాణలోని అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆధునికంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. 'సక్షమ్ అంగన్‌వాడీ' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 5,008 కేంద్రాలను ఆధునీకరించేందుకు రూ.30.04 కోట్లు కేటాయించినట్లు కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి వెల్లడించారు.ఆధునీకరణలో భాగంగా చిన్నారులకు అనువైన వాతావరణం, మిగతా2లో...

## ఈసీనెట్‌పై సమీక్షకు
# ఈసీ ఆదేశం

- సీనియర్ డిప్యూటీ ఈసీ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- ఎస్ఐఆర్‌పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవమేనన్న ఎన్నికల సంఘం




# తెలంగాణ తెగువకు ప్రతీక చాకలి ఐలమ్మ



చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమెకు నివాళులు అర్పించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి, ధిక్కార స్ఫూర్తికి చాకలి ఐలమ్మ నిలువెత్తు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. నాటి రాచరిక, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా

మిగతా2లో...



# నవంబర్ తర్వాత ఇరాన్‌పై మళ్లీ దాడులు : ట్రంప్

కోసం ఇరాన్ చేసిన ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరస్కరించినట్టు తెలుస్తోంది. నవంబరులో అగ్రరాజ్యంలో జరగనున్న మధ్యంతర ఎన్నికల తర్వాత , టెహ్రాన్‌పై మళ్లీ దాడులు చేసేందుకు సిద్ధమవ్వాలని ట్రంప్ భావిస్తున్నట్టు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి.

మిగతా2లో...

# కాంగ్రెస్ నేతలకు సవాల్

- 30న సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి భారీ సభ
- లక్ష మంది జన సమీకరణకు ఏర్పాట్లు.. వెయ్యి బస్సులు



ప్రజా పాలనకు వెయ్యి రోజులు దాటిన సందర్భంగా ఈ నెల 30న సిరిసిల్లలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభ కాంగ్రెస్ నేతలకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. 'చలో సిరిసిల్ల' పేరుతో చేపడుతున్న కార్యక్రమంలో సీఎం పాదయాత్రతో పాటు భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. సభకు లక్ష మంది జనాన్ని సమీకరించాలని మిగతా2లో...

## ఖైరతాబాద్ ఉప ఎన్నికలో
# పోటీ చేస్తాం

**తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటన**
**ప్రజా సమస్యలనే ప్రధాన అజెండాగా తీసుకెళ్తామని వెల్లడి**



: ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలో తెలంగాణ రక్షణ సేన తరఫున ప్రత్యక్షంగా పోటీ చేస్తామని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. త్వరలో తమ అభ్యర్థిని ప్రకటిస్తామని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రధాన అంశాలుగా తీసుకుని

మిగతా2లో...

## యాదాద్రి విద్యుత్ కేంద్రం నుంచి రోజుకు
# 14 కోట్ల యూనిట్ల విద్యుత్

**- ఆరు నెలల్లో పూర్తి స్థాయి ఉత్పత్తికి సన్నాహాలు**




-2లో

# విజయవంతంగా గణేశ్ నిమజ్జనాలు

**- ప్రశాంతంగా ముగిశాయి.. సీపీ సజ్జనార్**




## మన్మోహన్ సింగ్‌కు
# భారతరత్న ఇవ్వాలి

**- ప్రధాని పదవికి వన్నెతెచ్చిన మహనీయుడు: సీఎం రేవంత్‌రెడ్డి**

దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కోరారు. రంగారెడ్డి జిల్లా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో సర్కిల్‌లో శనివారం మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, కేంద్ర ఆర్థిక



విశిష్ట సేవలు అందించారని రేవంత్‌రెడ్డి కొనియాడారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి, దేశ ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేలా కీలక ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారని పేర్కొన్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ,




# 30నఇ బ్లాక్ కీలక భేటీ

**- సీఈసీ వ్యవహారం, 'సర్'పై ఉమ్మడి కార్యాచరణకు కసరత్తు**

సిద్ధమైంది. 30న న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ పార్టీల నేతలు సమావేశం కానున్నట్లు నవతెలంగాణ తెలిపింది.ఎన్నికల కమిషన్ వ్యవహారంపై భవిష్యత్

కమిషన్ విశ్వసనీయత, ఎన్నికల సంఘం వ్యవహారశైలి, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై కొనసాగుతున్న వివాదాల

# హైదరాబాద్ అండర్--19 లార్డ్స్ విద్యార్థిని ఆశ్రిత గౌడ్ ఎంపిక



**బాలాపూర్, మన వార్త మిర్రర్** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీ ఏ ) ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్--19 మహిళల క్రికెట్ సెలక్షన్ ట్రయల్స్ లో లార్డ్స్ హైస్కూల్, జిల్లెలగూడ 10వ తరగతి విద్యార్థిని అక్కి ఆశ్రిత గౌడ్ ఎంపికయింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆమెను ఘనంగా సన్మానించింది. ఈశ్వర్ గౌడ్ కుమార్తె అయిన ఆశ్రిత సాధించిన ఈ విజయంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప ఆశ్రితను అభినందిస్తూ, క్రీడల్లో ప్రతిభను చాటుతూ పాఠశాలకు, హైదరాబాద్ నగరానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణమని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం పాఠశాల బాధ్యత అని అన్నారు. ఆశ్రిత భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.డైరెక్టర్ శ్రీమతి సిద్ధాల శ్రీలత మాట్లాడుతూ, ఆశ్రిత సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు.డీన్ బబ్బూరి సతీష్ ఆశ్రితను అభినందిస్తూ, ఆమె విజయానికి తల్లిదండ్రులు, కోచ్‌లు మరియు పాఠశాల అందించిన ప్రోత్సాహం ఎంతో దోహదపడిందని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అక్కి ఆశ్రిత గౌడ్‌ను భారీ జ్ఞాపికతో ఘనంగా సత్కరించింది. అనంతరం ఆశ్రిత తండ్రి ఈశ్వ ర్ గౌడ్ మాట్లాడుతూ, తన కుమార్తెకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ 7, 2026 నుంచి కేరళలోని తిరువనంతపురంలో జరిగే పోటీల్లో హైదరాబాద్ అండర్--19 మహిళల జట్టు తరపున ఆశ్రిత ప్రాతినిధ్యం వహించనుందని తెలిపారు.తనకు లభించిన గౌరవానికి స్పందించిన అక్కి ఆశ్రిత గౌడ్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సహ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు . మరింత కష్టపడి సాధన చేసి భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాలన్నదే తన లక్ష్యమని వెల్లడించిం ది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.ఎల్. మారియన్, ఉపాధ్యాయులు, సిబ్బం ది, విద్యార్థులు పాల్గొని ఆశ్రితకు ఘనంగా అభినందనలు తెలిపారు.లార్డ్స్ హైస్కూల్ జిల్లెలగూడ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తరపున అక్కి ఆశ్రిత గౌడ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆమె క్రీడా ప్రస్థానం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.




# బీజేవైఎం మండల అధ్యక్షుడిగా ఉప్కాగుల గిరిబాబు గౌడ్.!

## - యువ నేత ఉప్కాగులకే యువమోర్చా పగ్గాలు.!



**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి:**

సంస్థాన్ నారాయణపురం మండల భారతీయ జనతా యువ మోర్చా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన యువ నేత ఉప్కాగుల గిరిబాబు గౌడ్‌కు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఉప్కాగుల గిరిబాబు గౌడ్ చిన్న వయసులోనే రాష్ట్రీ య స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కార్యక్రమాలు, సిద్ధాంతాలకు ఆకర్షితుడై ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. తర్వాత క్రమంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) సంస్థాన్ నారాయణపురం మండల కన్వీనర్‌గా 2007, 2008లో పనిచేస్తూ విద్యార్థుల సమస్యలపై అనేక కార్యక్రమాలను నిర్వహి చారు.సహస్ర వేదిక్ సేవా సమితిలో క్షేత్రస్థాయి నుంచి పనిచేస్తూ, ఆ సంస్థలో ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రతి సమస్యను ప్రజలకు తెలియపరుస్తూ, క్షేత్రస్థాయిలో వాటిపై వినతులను మండల అధికారులకు తెలియపరుస్తూ, సమస్యల పరిష్కారం కోసం ప్రతిక్షణం పనిచేసే వ్యక్తిగా ఉప్కాగుల గిరిబాబు గౌడ్‌కు పేరు ఉంది.

**చౌటుప్పల్ నుంచి నారాయణపూర్‌కు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని నిర్వహించిన పాదయాత్రలో గిరిబాబు గౌడ్ కీలక పాత్ర**

నారాయణపూర్ నుంచి చౌటుప్పల్ కు డబల్ రోడ్డు మంజూరు కు గిరి గౌడ్ కీలక పాత్ర అందరికీ తెలుసు. గత సర్పంచ్ ఎన్నికల నుంచి, మొన్న జరిగిన ఉప ఎన్నిక ల్లో, నిన్నటి ఎమ్మెల్యే ఎన్నికల్లో సంస్థాన్ నారాయణపురంలో భారతీయ జనతా పార్టీ అధిక ఓటు రాబట్టడంలో ఉప్కాగుల గిరిబాబు గౌడ్ కృషి కూడా ఉంది.స్థానిక, ప్రాంతీయ సమస్యలతో పాటు జాతీయ సమస్యలను కూడా యువతతో పంచు కుంటూ, యువతతో, యువజన సంఘాలతో మమేకమై యువతలో మంచి పట ్టున్న నాయకుడిగా పేరున్న ఉప్కాగుల గిరిబాబు గౌడ్‌కు సంస్థాన్ నారాయణపురం మండల భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మండల అధ్యక్షుడిగా ఎన్నిక కావడం భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు కీలకమని అభిప్రాయపడుతున్నారు





# కల్వకుర్తి కోర్టు నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలి

## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి న్యాయవాదుల వినతి



**కల్వకుర్తి, సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:-** కల్వకుర్తి కోర్టు నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని స్థానిక న్యాయవాదులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ సహకారంతో ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం కోర్టు నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.న్యాయవాదుల వినతిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. వెంటనే స్థానిక ఆర్అండ్‌బీ శాఖ అధికారితో ఫోన్‌లో మాట్లాడి కోర్టు నూతన భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణ ప్రతిపాదనలను త్వరగా తనకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే న్యాయశాఖ ముఖ్య కార్యదర్శితో మాట్లాడి భవన నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. త్వరలోనే కోర్టు నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగేలా కృషి చేయాలని న్యాయవాదులను కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. మల్లేష్, ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్, ఉపాధ్యక్షుడు నాగరాజు, సీనియర్ న్యాయవాదులు వెంకటరెడ్డి, చిందం కృష్ణయ్య, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రమణ, లక్ష్మణ్‌రాజు, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# తార్నాకలో భారీ ఉచిత వైద్య శిబిరం



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 27:** తెలంగాణ రాష్ట్ర వంజారి సంఘం ప్రాంగణంలో వంజారి వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.సమాజంలో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. వంజారి సమాజ సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పలువురు అభినం దించారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర వంజారి సంఘం అధ్యక్షుడు కాలేరు నరేష్, కాలేరు విశ్వనాథం, మాజీ ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశం, సభ్యులు రాజ్‌కుమార్, నర్సింగ్‌రావు, అజయ్, శ్రీనివాస్, వంజారి సంఘం మాజీ సభ్యులు రామోజీ, కారిపె ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు కొత్త అవకాశాలు



**హైదరాబాద్ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:-** విద్యార్థుల్లో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలతో పాటు సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో హైదరాబాద్‌లోని టాస్క్ కార్యాలయంలో ‘మొబైల్ ఫిల్మ్‌మేకింగ్ అండ్ సినిమాటోగ్రఫీ’పై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కళాశాల కు చెందిన 56 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొబైల్ ఫిల్మ్‌మేకింగ్, ఫొటోగ్రఫీ ప్రాథమిక అంశాలు, కెమెరా పద్ధతులు, చిత్ర చట్రం, వెలుతురు, దృశ్య కథనం, సినిమాటోగ్రఫీ తదితర అంశాలపై విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించారు. స్మార్ట్‌ఫోన్‌తో నాణ్యమైన దృశ్యాలను రూపొందించడం, కథను ఆకట్టుకునేలా చిత్రీకరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఆసక్తులు, నేర్చుకున్న అంశాల ను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికత యువతకు అనేక కొత్త అవకాశాలను అందిస్తోందన్నారు. ఖరీదైన పరికరాలు లేకుండానే స్మార్ట్‌ఫోన్‌తో మంచి కథను, ఆలోచనను, దృశ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసే అవకాశం ఉందన్నారు.విద్యార్థులు చదువుతో పాటు తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచి ంచారు. ఫొటోగ్రఫీ, ఫిల్మ్‌మేకింగ్, కంటెంట్ సృష్టి వంటి రంగాల్లో నైపుణ్యాలు అభివృ ద్ధి చేసుకుంటే ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను పొందవచ్చన్నారు. అనంతరం శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 56 మంది విద్యార్థులకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఫిల్మ్‌మేకింగ్ శిక్షకుడు రోషన్‌తో పాటు టాస్క్ ప్రతినిధులు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశవనాథ త్రికుటాలయం శిల్పకళావైభవానికి ప్రతీక

## ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్,అదనపు కలెక్టర్ రాజా గౌడ్



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27**సంస్కృతి, సంప్రదా యాలు తెలిసే విధంగా, యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టించే విధంగా ంరాష్ట్రంలో పర్యాటక రంగం 50 వేల కోట్ల అభివృద్ధి సాధించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగం అభిృవృద్ది కి కృషి చేస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణ శ్రీ చెన్నకేశవ నాద త్రికుటాలయం రాయికల్ లో ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ రాజా గౌడ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తం గా పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ చూపి చిన 180 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. త్రికూ టలయం లో రాయికల్ పట్టణ ప్రజల అవ సరాల నిమిత్తం నిధులు కేటాయించి మంటపాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. పర్యాటక పురావస్తు శాఖ సహాకారం తో అభిృవృద్ది చేస్తాం. జూపల్లి కృష్ణారావు పర్యాటక శాఖ మంత్రి తో మాట్లాడి ప్రణాళికలు అనుగుణంగా గుడికోట అభివృద్ధి చేస్తాం. .ఆలయ కమిటీ వినతి పత్రాన్ని అందజేశారు అని దానికి అనుగుణంగా అభివృద్ధి చేయటానికి సిద్ధంగా ఉన్నాం. రైసింగ్ తెలంగాణ 2047 లో భాగంగా 50 వేల కోట్ల పెట్టుబడుల కు ప్రభుత్వం కృషి చేస్తూ ఉంది. కొన్ని దేశాలు పర్యాటక రంగం పై ఆధారపడి అభిృవృద్ది సాధిస్తున్నాయి. పురాతన కట్టడాలు కాపాడుతూ పర్యాటక అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాయికల్ పెద్ద చెరువు జలకళ తో ఉండడానికి గతంలో కృషి చేయటం జరిగిం ది అని ముఖ్యమంత్రి సహాకారం తో 1 కోటి నిధులతో పెద్ద చెరువు దగ్గర సుందరీకరణ పనులు చేపట్టడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్,ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, వైస్ చైర్మన్ సౌజన్య శ్రీదర్ రెడ్డి,కమిషనర్ మనోహర్ గౌడ్ ,పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, డిఈఓ రాము, డివైఎస్ఓ రవి, కౌన్సిలర్ లు, సర్పంచులు పాల్గొన్నారు.

# సిర్పూర్ కాగజ్‌నగర్ పేపర్ మిల్లు రైతులకు క్షేత్రస్థాయి అవగాహన




**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27**జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో కట్కాపూర్ గ్రామ రైతులు సిర్పూర్ కాగజ్‌నగర్ పేపర్ మిల్లు గ్రావీ ుణ రైతులకు క్షేత్రస్థాయి అవగాహన పర్యటన జరిగింది. ఈ పర్యటనలో భాగ ంగా సామాజిక అడవుల పెంపకం, ప్రత్యామ్నాయ పంటల ద్వారా రైతులకు చేకూరే ఆదాయ మార్గాలపై మిల్లు ప్రతినిధులు క్షుణ్ణంగా వివరించారు. రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అందించే సరుగుడు, సుబాబుల్, నీలగిరి వంటి వివిధ రకాల వాణిజ్య మొక్కల పెంపకంపై ఈ పర్యటనలో ప్రధానంగా అవగాహన కల్పించారు... ఇట్టి కార్యక్రమంలో రైతులు మార రాజరెడ్డి, చెక్క బండి సుధాకర్ రెడ్డి, సల్లూరి తిరుపతి, కొంగరి మల్లేశం, చింతలపల్లి చిన్నరాజ రెడ్డి, ఇట్నేని ఆంజనేయులు, బొడ్డు గంగాధర్, భారతపు భూమన్న, ఎడమల శ్రీధర్ రెడ్డి, ముద్దసాని లింగన్న, బాసెట్టి గంగారెడ్డి, సొరపాక జలపతి, ఎండి ఉపార్, నాయిని మల్లయ్య, సోమిశెట్టి లింబాద్రి, మంచాల ధర్మరాజు పాల్గొన్నారు

# అక్షరాస్యత పెంపే లక్ష్యంగా ఉల్లాస్ పరీక్ష



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27**వయోజనుల్లో అక్షరాస్యతను పెంపొందించి, చదవడం, రాయడం, ప్రాథమిక సంఖ్యా పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు రోజువారీ జీవితంలో వాటిని వినియోగించుకునేలా చేయడమే ఉల్లాస్ పరీక్ష ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, చైర్మన్ కట్కం రవీందర్ ఆధ్వర్యంలో ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు 180 మంది హాజరై పరీక్ష రాసినట్లు మెప్మా టీఎంసీ రాధా తెలిపారు. అక్షరాస్యతతో పాటు ఆర్థిక, డిజిటల్, జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం ద్వారా వయోజనుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం రైతుల పాదయాత్ర

## - డీఎల్ఐ ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్

**కల్వకుర్తి, సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:-** పాలమూరు ప్రాంత ప్రయె




జనాలను కాపాడాలని, డీఎల్ఐ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని డివ ాండ్ చేస్తూ పాలమూరు పెండింగ్ ప్రాజెక్టుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం రైతులతో కలిసి భారీ పాదయాత్ర నిర్వహించారు.వంగూరు మం డలం ఉల్పర గ్రామం నుంచి ప్రారంభమైన పాదయాత్రలో పరిసర గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉల్పర నుంచి కోనాపూర్, రంగాపూర్ మీదుగా కల్వకుర్తి వరకు పాదయాత్ర కొనసాగింది. డప్పు చప్పుళ్ల, నినాదాలు, ఆటపాటలతో పాదయాత్ర ఉత్సాహంగా సాగింది.పాదయాత్రకు మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, పాలమూరు ఎంపీ డీకే. అరుణ, ఎమ్మెల్సీ కోదండరాం, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తదితరులు సంఘీభావం తెలిపారు. కల్వకుర్తి ఆర్డీవో ఆఫీసు వద్ద డిటి కి డిండి ప్రాజెక్టు ని రద్దు చేయాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ.. డీఎల్ఐ ప్రాజెక్టు అమలుతో పాలమూరు ప్రాంత రైతులు, స్థానిక సాగునీటి వనరులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. పాలమూరు ప్రాంతానికి ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్వచ్ఛతాహి సేవ 2026 లో భాగంగా అవగాహన

## -ప్లాస్టిక్‌కు నో చెప్పండి -- పర్యావరణాన్ని కాపాడండి"
## "మన భూపతిపూర్ -- మన బాధ్యత"
## -గ్రామ పంచాయతీ, జెడ్పిహెచ్ ఎస్ భూపతిపూర్ ఆధ్వర్యంలో కార్యక్రమం




**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27**కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవ 2026 లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు భూపతిపూర్ జిపి వద్ద ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి గ్రామాన్ని పరిశుభ్రంగా, పర్యావరణహితంగా మార్చే లక్ష్యంతో భూపతిపూర్ గ్రామంలో జెడ్పిహెచ్ ఎస్ విద్యార్థులతో ప్లాస్టిక్ రహిత సమాజంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు పాల్గొని ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్లపై, కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా తగిన విధంగా పారవేయాలని సూచిస్తున్నారు. ప్లాస్టిక్‌కు ప్రతా మాన్యయంగా వస్త్ర సంచులు, పేపర్ బ్యాగులు, పునర్వినియోగ వస్తువులను ఉపయోగించాలని ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రతి కుటుంబం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తే గ్రామాన్ని పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని నిర్వాహకులు తెలిపారు. అనే నినాదాలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్లాస్టిక్ రహిత భూపతిపూర్ కోసం గ్రామంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన మహేందర్, ఉప సర్పంచ్ మూగల సంజీవచారి, కార్యదర్శి ఆదిత్య రాజ్, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వార్డ్ మెంబెర్ మంత్రి కొమురయ్య, సోమ రమేష్ రెడ్డి , మాజీ ఎస్ ఎంసి చైర్మన్ జక్కుల రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# పాడ్యమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

## - స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ
## - ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ



**వార్త మిర్రర్ జగిత్యాల సెప్టెంబర్ 27** ఆదివారం భానువాసరే భాద్రపద మాసం శుక్ల పక్షం పాడ్యమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పంవ్దినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగి నది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, సహాయ కోశాధికారి గోపి, భారతాల రాజసాగర్, వేముల రాజేష్, యాంసాని శంకరయ్య, లక్ష్మి నారాయణ-జ్యోతి, రవికుమార్ -అనూష, అడ్లగట్ట రవీందర్, చెన్న సుధాకర్, మల్లేశం,హరికృష్ణ, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హరిహర దేవస్థానం వృషభద్రి సంజయ్ కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## - అధ్యక్షుడిగా జింకల లింగయ్య ఎన్నిక



**దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్:** :హరిహర దేవస్థానం వృషభద్రి సంజయ్ కాలనీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవస్థానం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా జింకల లింగయ్య ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా వనం నరసింహ, జింకల మల్లయ్య, గౌరవ అధ్యక్షుడిగా దాసపత్రి జగదీశ్వర్, మీడియా సలహాదారుగా మునిని అంజన్ బాధ్యతలు స్వీకరించారు.ఉపాధ్యక్షులుగా మన్న యాదగిరి, మునిని సత్తయ్య, వెలిజాల సురేష్, జింకల మధు; ప్రధాన కార్యదర్శిగా జెల్ల ఆంజనేయులు; కోశాధికారిగా గుండు సురేష్ ఎన్నికయ్యారు. సహాయక కార్యదర్శులుగా నీల నవీన్, బూసరాజు కుమార్, పగిడిమర్రి శివ, వనం మహేష్; ఈవెంట్ ఆర్గనైజర్లుగా జింకల భాను, బొడ్డుపల్లి అరవింద్ బాధ్యతలు చేపట్టారు.కార్యవర్గ సభ్యులుగా వనం శ్రావణ్ కుమార్, నీల చంద్రయ్య, నేలపట్ల సైదులు, మంగిలిపల్లి నరసింహ, నరాల శ్రీకాంత్, పున్న రమేష్, రాసమల్ల నాగయ్య, వెలిజాల శ్రీను, గడుసు శ్రీనివాస్, గుండు నరేష్, ఏలె జగదీశ్వర్, రాగిశెట్టి మనోహర్, మంగిలిపల్లి కొండయ్య, జింకల నరేష్, గడిగ వెంకటయ్య, సూరెపల్లి సూర్యనారాయణ, సూరెపల్లి రాజా రమేష్, దాసపత్రి రాము తదితరులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఆలయ అభివృద్ధి మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.




# వెల్లివిరిసిన మతసామరస్యం

## - వినాయక నిర్వాహకులకు మైనార్టీ నాయకులు ఉచితంగా టీ-షర్టు అందజేత

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27**వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో మత సామరస్యం వెల్లివిరిసింది. కులమతాలకు అతీతంగా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వర్ధిల్లాలని కిష్టంపేట మైనార్టీ నాయకులు ఉప సర్పంచ్ షేక్ చాంద్ పాషా అన్నారు. గ్రామంలో వినాయక నిమజ్జనంలో భాగంగా యూత్ యువ కులకు రాక్ స్టార్ యూత్, స్టిట్ గాయ్స్ యూత్, రెడ్ బుల్స్ యూత్, అంబేద్కర్ యూత్, బ్లూ వారియర్స్ యూత్, ఈగల్ యూత్.. సభ్యులందరికీ టీ షర్ట్ లు పంపిణీ చేసి యువకులకు ఐక్యతగా ఉండి పలు కార్యక్రమలు చేపట్టాలని కోరారు. అనంతరం చాంద్ పాషాను యువకులు సాల్వతో సన్మానం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ పండుగలు అనేవి కేవలం పూజలకు మాత్ర మే పరిమితం కాకుండా, మనుషుల మధ్య బంధాలను, ఐక్యతను పెంచడానికి ఉపయోగపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిపురపు సత్తయ్య, ఆడెపు హరికృష్ణ, కట్ట సురేష్, ఆకుల శ్రీనివాస్, గాజేంగి వెంకటేష్,ఏలేటి నారాయణరెడ్డి గ్రామ యువకులు పాల్గొన్నారు...



# 18 ఏళ్లుగా నిరుద్యోగ యువతకు 'ఆసరా'

## - ఉద్యోగ కలలకు బాటలు వేస్తున్న బొల్ల శివశంకర్ సేవా ప్రస్థానం
## -63 కంపెనీలు.. వెయ్యి మంది నిరుద్యోగులు.. 300 మందికి జాయినింగ్ సర్టిఫికెట్లు
## - ఒకే వేదికపై భారీ ఉద్యోగ మేళా.. యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ఆసరా ఫౌండేషన్ ముందడుగు

**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది సెప్టెంబర్ 27**
ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ.. వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ఆసరా ఫౌండేషన్ గత 18 ఏళ్లుగా తన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేయాలనే సంకల్పంతో ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలు నిరుద్యోగులకు ఆశాకిరణంగా నిలుస్తున్నాయి. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన లభించింది.

**ఒకే వేదికపై 63 కంపెనీలు**
ఉద్యోగ అవకాశాల కోసం వివిధ ప్రాంతాల నుంచి సుమారు 1,000 మంది నిరుద్యోగ యువత జాబ్‌మేళాకు తరలివచ్చారు. యువతకు అందుబాటులో ఉండేలా ఒకే వేదికపై సుమారు 63 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అభ్యర్థుల విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యాలు, ప్రతిభ ఆధారంగా కంపెనీల ప్రతినిధులు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. వివిధ దశల్లో నిర్వహించిన ఇంటర్వ్యూల అనంతరం సుమారు లిలి300 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి కార్యక్రమంలోనే జాయినింగ్ సర్టిఫికెట్లు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉద్యోగ వేటలో యువతకు ఒకేచోట అనేక అవకాశాలువివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని తమ విద్యార్హతలు, ఆసక్తికి అనుగుణంగా కంపెనీలను ఎంపిక చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. సాధారణంగా ఉద్యోగం కోసం ఒక్కో కంపెనీ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండగా.. ఈ జాబ్‌మేళా ద్వారా ఒకే వేదికపై 63 కంపెనీలను కలుసుకునే అవకాశం లభించడంతో యువతకు అనేక అవకాశాలను ఒకేసారి పరిశీలించే వెసులుబాటు కలిగింది. కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్, ఊదరి యాదయ్య, గడ్డం ఇందిరా రాజరత్నం ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.



**18 ఏళ్లుగా యువతకు అండగా 'ఆసరా'**
ఈ సందర్భంగా ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో ఆసరా ఫౌండేషన్‌ను స్థాపించామని తెలిపారు. గత 18 సంవత్సరాలుగా నిరుద్యోగ యువత కోసం వివిధ ఉద్యోగ మేళాలు నిర్వహిస్తూ, వారికి ఉద్యోగ అవకాశాలను చేరువ చేస్తున్నామని చెప్పారు. పార్టీలకు అతీతంగా యువతకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని, ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఒక్కరికీ సరైన అవకాశాన్ని అందిం చాలన్నదే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈసారి నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు సుమారు వెయ్యి మంది యువత హాజరుకావడం, 63 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించడం, సుమారు 300 మంది ఉద్యోగాలకు ఎంపికై జాయినింగ్ సర్టిఫికెట్లు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. యువతకు లభిస్తున్న ఉపాధి అవ కాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉద్యోగంలో చేరిన అనంతరం నిరంతరం తమ నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని బొల్ల శివశంకర్ సూచించారు.

**300 కుటుంబాలకు ఉపాధి భరోసా**
జాబ్‌మేళాలో ఎంపికైన సుమారు 300 మంది యువతకు జాయినింగ్ సర్టిఫికెట్లు అందించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉద్యోగం సాధించిన యువతలో కొత్త ఉత్సాహం కనిపించింది. తమకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు అభ్యర్థులు ఆకాంక్షించారు. ఉద్యోగం అంటే కేవలం ఒక వ్యక్తికి ఉపాధి మాత్రమే కాకుండా.. ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా అనే ఉద్దేశంతో ఆసరా ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలు నిరుద్యోగ యువతలో నూతన ఆశలు నింపుతున్నాయి.

**ఫౌండేషన్ ప్రతినిధుల సహకారం**
కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్ల కవితతో పాటు ఫౌండేషన్ ప్రతినిధులు విజయ్, రాఘవ, సమ్మత్, భాస్కర్, మురళి, అబ్బాస్, రాజశేఖర్, రమేష్, ఉత్తరయ్య, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగ యువత, వారి తల్లిదండ్రులు, ఉద్యోగ సంస్థల ప్రతినిధులు హాజరై జాబ్‌మేళాను విజయవంతం చేశారు. 18 ఏళ్ల సేవా ప్రస్థానం.. వేలాది యువతకు ఉద్యోగ అవకాశాల చేరువ.. నిరుద్యోగ కుటుంబాలకు ఆర్థిక భరోసా లక్ష్యంగా ఆసరా ఫౌండేషన్ ముందుకు సాగుతున్న తీరు పలువురి ప్రశంసలు అందుకుంది.

# కాంగ్రెస్ నేత పబ్బు రాజు గౌడ్ తల్లి వజ్రమ్మ మృతి

## - ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**వార్త మిర్రర్,చౌటుప్పల్ ప్రతినిది సెప్టెంబర్ 27** మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ బాధ్యతలు నిర్వహించే దండు మల్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్ మాతృ మూర్తి వజ్రమ్మ హైదరాబాద్ లోని తమ స్వగృహంలో మృతి చెందారు, ఈ విషయం తెలుసుకున్న వెంటనే మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి వజ్రమ్మ పర్దిదేహం పై పుష్పగుచ్ఛం సమర్పించి ఘనం గా నివాళులు అర్పించారు, అనంతరం ఏ మ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పబ్బు రాజు గౌడ్ కు సానుభూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ ఈడుదుల మస్తాన్ బాబు, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,వెల్గ సుజాత, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పర్నె శివారెడ్డి, శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం చైర్మన్ కంచర్ల అశ్విన్ రెడ్డి, శ్రీ రామాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, కాంగ్రెస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు వజ్రమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునుగోడు నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు,

# రైతులకు మద్దతుగా తల్లోజు ఆచారి

## - డీఎల్ఐ ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్



కల్వకుర్తి, సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:- పాలమూరు ప్రాంత ప్రయోజనాలను కాపాడాలని, డీఎల్ఐ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పాలమూరు పెండింగ్ ప్రాజెక్టుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం రైతులతో కలిసి భారీ పాదయాత్ర నిర్వహించారు.
వంగూరు మండలం ఉల్పర గ్రామం నుంచి ప్రారంభమైన పాదయాత్రలో పరిసర గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉల్పర నుంచి కోనాపూర్, రంగాపూర్ మీదుగా కల్వకుర్తి వరకు పాదయాత్ర కొనసాగింది. డప్పు చప్పుళ్లు, నినాదాలు, ఆటపాటలతో పాదయాత్ర ఉత్సాహంగా సాగింది. ఈ పాదయాత్రకు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి సంఘీభావం తెలిపారు. ఆయన వెంట బీజేపీ నాయకులు, రైతులు జేఏసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ111వ జయంతి ఉత్సవశీ



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ111వ జయంతి ఉత్సవాన్ని స్థానిక పద్మశాలి సేవా సంఘ భవనంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి వారు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు చేసిన త్యాగాలను, సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు సిరిపురపు ఆనందం, అనుమల్ల మల్లేశం, ప్రధాన కార్యదర్శి మోర శివకుమార్, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, ప్రచార కార్యదర్శి మిట్టపల్లి జగన్, యువజన సంఘం అధ్యక్షులు మోర గణేష్, బొమ్మకంటి ధర్మపురి, మిట్టపల్లి రాజేందర్, రవీందర్, వంగరి నరేష్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువకులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలి..



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 27** చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో యువకులందరూ కలసి దబ్బటి రాములు గౌడ్ ఆధ్వర్యంలో యువకులు అందరు ఐదు కిలోమీటర్ల పరువు పందెంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేలపట్ల గ్రామ సర్పంచ్ వసంత నాగేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి పరుగు పందెం ప్రారంభోత్సవం చేశారు. మాట్లాడుతూ గ్రామంలో యువకులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని మంచి ఆరోగ్య అలవాట్లు కలిగి ఉండాలని గ్రామంలో యువత అందరూ మంచి నడవడికతో మంచి అలవాటతో ఉండాలని అలాగే మంచి శరీర కలిగి ఉండాలని ప్రతి రోజు ఉదయం ఐదు కిలోమీటర్లు నడవాలని అన్నారు .తనంతరం వారందరికీ మెడల్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్నం బాలరాజ్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

# నాలుగు తరాల కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం..



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 27**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తాళ్ల సింగారం గ్రామానికి చెందిన కీర్తిశేషులు సూర్వి రాజమ్మ సాయన్న గౌడ్ దంపతుల కు చెందిన కుమారులు,కుమార్తెల కుటుంబ బంధువుల ఆత్మీయ సమ్మేళనం చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామంలో ఒక ఫామ్ లో ఘనంగా జరుపుకున్నారు. నాలుగు తరాలకు చెందిన సుమారు 200 మంది కుటుంబ సభ్యులు ఒకే ఫ్యామిలీకి చెందిన సుర్వి రాజమ్మ సాయన్న గౌడ్ కుటుంబ సభ్యులు అందరూ ఒకే వేదికపై చేరి వారి యోగక్షేమా తెలుసుకొని కుటుంబ సభ్యుల మధ్య పిల్లలు,పెద్దలు ఆనందోత్సవాల మధ్య ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. నాలుగు తరాల చెందిన కుటుంబ సభ్యులు చెందిన ఒకటే చోట కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఇలాంటి ఆత్మీయ కలయికల వల్ల కుటుంబాల మధ్య అనురాగం ఆత్మీయత ఉంటుందని అన్నారు..

## ఆవోపా ధర్మపురి మండల నూతన కార్య వర్గం ఎన్నిక



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27**జక్కు రవీందర్ అధ్యక్షతన ఆదివారం ఆవోపా ధర్మపురి మండల కార్యవర్గ సమావేశం స్థానిక ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘంలో జరిగింది. ఇట్టి "సవ రావేశంలో ఇంతకు ముంద ఎన్న కార్యవర్గం పదవీకాలం ముగిసినందున జగిత్యాల జిల్లా ఆవోపా అధ్యక్షులు శ్రీ రాజేశుని శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు శ్రీ జక్కు రవీందర్ ల ఆధ్వర్యంలో నూ తన కార్యవర్గమును ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి సర్వ సభ్య సమావేశం ద్వారా నూతన కార్యవర్గము ను నియమిస్తూ తీర్మాణించడం జరిగింది. గౌరవ అధ్య క్షులుగా - శ్రీ జక్కురవీంధర్, అధ్యక్షులుగా శ్రీరంగశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా శ్రీ జొన్నల వీరేశం, ఆర్థిక కార్యదర్శిగా అక్కనపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ముత్యపు రమేష్, దొంతుల శ్రీధర్, సాదు శ్రీకాంత్, ఆర్గనైజర్ సెక్రటరీగా శ్రీ కొండ వినయ్ డైరెక్టర్స్ గా శ్రీ మహంకాళి సుమిత్ చంద్ర, అక్కనపెల్లి అజయ్, శ్రీ గోలి ఆకాష్, శ్రీ రంగ శ్రీ చరణ్,